ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచెందర్



మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచెందర్

జ్యోతినగర్: క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచెందర్ అన్నారు. శుక్రవారం రాత్రి ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని మిలీనియం హాలులో రిజర్వేషన్ల అమలుపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్‌కుమార్ బాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. పెద్దపల్లి జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు. అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, డీసీపీ ఎం.చేతన, ఆర్డీవో హనుమానాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

జ్యోతినగర్: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచెందర్‌కు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాంతానికి హైదరాబాద్ నుంచి రామగుండం వస్తున్న క్రమంలో ఆయనకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌కు చేరుకున్న అనంతరం ఆయన డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జ్యోతిభవన్‌లో ఆయనకు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్‌రంజన్ పాండు పుష్పగుచ్ఛం అందించారు. ఏజీఎం బిజయ్‌కుమార్ సిగ్దర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చిన బీజేపీ శ్రేణులు

రామగుండం: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన వడ్డెపల్లి రాంచందర్ తొలిసారిగా వస్తున్న నేపథ్యంలో శుక్రవారం రాత్రి రామగుండం బైపాస్ వద్ద బీజేపీ నాయకులు, పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి స్వాగతం పలికారు. జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, డీఆర్‌యూసీసీ సభ్యుడు క్యాతం వెంకటరమణ, పార్టీ సీనియర్ నాయకురాలు బల్మూరి వనిత, మాతంగి రేణుక, రాజేందర్, మామిడి రాజేశ్, కోమళ్ల మహేశ్, సంజీవ్ ఉన్నారు.



రామగుండం: మంగళహారతితో స్వాగతం పలుకుతున్న జెడ్పీటీసీ సంధ్యారాణి

గ్యారంటీ పథకాలన్నీ అమలు చేస్తాం

పెద్దపల్లిరూరల్: సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన గ్యారంటీ పథకాలన్నీ అమలు చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీసులో శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను 40మంది లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని హన్మంతునిపేటలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఎంపీపీ స్రవంతి, జెడ్పీటీసీ రామ్మూర్తి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ రాజ్‌కుమార్, నాయకులు మల్లయ్య, సంపత్, సుభాష్‌రావు, కుమార్, అమ్రేశ్, శ్రీకాంత్, శంకర్, రాజేందర్, తిరుపతిరావు, రమేశ్, ప్రసాద్, సుధాకర్‌రావు, కుమార్ ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎలిగేడు: రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 18మందికి రూ.18లక్షల విలువైన కల్యాణలక్ష్మి, ఒకరికి షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో అనిల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

చికితకు సన్మానం



పెద్దపల్లిరూరల్: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్‌కు చెందిన తానిపర్తి చికిత ఆర్చరీలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అందించిన పురస్కారాలలో తానిపర్తి చికితకు విశిష్ట మహిళా పురస్కారం అందించింది. దీంతో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే విజయరమణారావు చికితను సన్మానించారు.

ఎమ్మెల్యేకు సన్మానం

సుల్తానాబాద్/ఎలిగేడు: మున్నూరుకాపుల కలను సహకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై సుల్తానాబాద్ మండల, పట్టణ మున్నూరుకాపు సోదరులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని శివపల్లిలో ఎమ్మెల్యే విజయరమణారావు ఇంటికి వెళ్లి ఆయనను సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఉన్నారు.

క్లుప్తంగా

గృహలక్ష్మి దరఖాస్తు కోసం బారులు



బారులు తీరిన లబ్ధిదారులు

ఓదెల: మండలంలో గృహలక్ష్మి మంజూరు కోసం మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులు బారులు తీరారు. శుక్రవారం జీరో కరెంటు బిల్లుల మంజూరు కోసం మండలంలోని కొలనూర్, ఓదెల, పొత్కపల్లి, గుంపుల, గూడెం గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో వినియోగదారులు అధికారులకు దరఖాస్తులు సమర్పించారు.

మద్యం సేవించి వాహనం నడపొద్దు

సుల్తానాబాద్: వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపొద్దని ఎస్సై శ్రవణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని శ్రీరాంపూర్ క్రాస్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనం నడుపుతున్నప్పుడు మద్యం సేవించి నడపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉన్నాయని, కుటుంబ సభ్యులు తమపై ఆధారపడి ఉన్నారని మరిచిపోకుండా వాహనం నడపాలని సూచించారు. శనివారం నిర్వహించే లోక్ అదాలత్‌ను పలు కేసుల్లో ఉన్న ఇరువర్గాలు వారు రాజీ కుదుర్చుకొని రావాలని కోరారు. పలువురికి వాహనదారులు జరిమానా విధించారు.

ఎరువుల వాడకంపై అవగాహన

జూలపల్లి: మండలంలోని తేలుకుంట రైతువేదికలో శుక్రవారం కరీంనగర్ రైతుశిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి మమత పంటల సాగు ఎరువుల యజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. హాజరైన రైతులకు పలు సూచనలు చేశారు. ఏఈవో కిరణ్మయి, రైతులు రవీందర్‌రెడ్డి, కనుకయ్య, సంపత్‌కుమార్, హన్మంతరెడ్డి, సుభాన్, రాజేశం ఉన్నారు.

డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

సుల్తానాబాద్: ఇంటి పరిసరాలలో పిచ్చిమొక్కలు పెరగకుండా ఇంటి యజమాని బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ సూచించారు. శుక్రవారం డ్రైనేజీలు శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికుల పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ డ్రైనేజీల్లో మొక్కలు పెరగకుండా కార్మికులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.

కళాకారుల ప్రదర్శన

ముత్తారం: మండలంలోని పోతారంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల వాడకం కలుగు నష్టాలను కళాకారులు తమ పాటల రూపంలో అవగాహన కల్పించారు. కళాకారులు కోండ్ర వెంకన్నగౌడ్, జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్‌గౌడ్, సలేంద్ర రాజన్న, ఇల్లందుల మల్లేశ్‌గౌడ్, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, శ్రీవల్లిక పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా



మాట్లాడుతున్న శ్రీధర్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ నాయకుడు వునుకొండ శ్రీధర్ అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయమని, ఆయన సారథ్యంలోనే ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నాయకులు సజ్జద్, భూమయ్య, బాలసాని సతీశ్ ఉన్నారు.

అర్హులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

పెద్దపల్లిరూరల్: అర్హులైన వారంతా తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోవాలని ట్రినిటి డిగ్రీ, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ సీతూరెడ్డి అన్నారు. నెహ్రూ యువత కేంద్రం, సంకల్ప యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రినిటి కాలేజీలో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు.

ఆస్తిపన్ను వసూళ్లపై దృష్టిపెట్టండి

కోల్‌సిటీ: ఆస్తి పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ పొందే అవకాశాన్ని ఎక్కువ మంది ఉపయోగించేకునేలా విస్తృత ప్రచారం చేయాలని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సీ.హెచ్.శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సమావేశాల్లోనూ ఈ విషయాన్ని వివరించి, ఆస్తి పన్ను వసూళ్లు మెరుగుపడడానికి సహకరించాలని మెప్మా సిబ్బందిని కోరారు. ప్రజాపాలన దరఖాస్తుదారుల సందేహాలను నివృత్తి చేసి, ఆన్‌లైన్‌లో అన్ని వివరాలను నమోదు చేసి అర్హులకు విద్యుత్ జీరో బిల్లు అమలు కావడానికి సిబ్బంది సహకరించాలని కోరారు. గ్యాస్ సబ్సిడీ పొందడానికి ఈకేవైసీ చేయించుకొని ఉండాలని తెలియజేయాలన్నారు. ఏప్రిల్ 1 నాటికి 18ఏళ్లు నిండే వారు ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయడానికి తోడ్పాటునందించాలని కోరారు. రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు తొలగించి, గోడలపై రాతలు చెరిపివేయాలని పారిశుధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది విధులకు హాజరు కావాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు, ఎస్ఈ చిన్నారావు, సెక్రెటరీ రాజు, సూపరింటెండెంట్ మనోహర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

ఓటుహక్కుపై తల్లిదండ్రులను చైతన్యపర్చండి

కోల్‌సిటీ: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తల్లిదండ్రులు ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రతి విద్యార్థి చైతన్యపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం గోదావరిఖని అశోక్‌నగర్‌లోని జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన, ఎన్నికల కమిషన్ స్వీప్ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. కుల, మత, జాతి, వర్గ, భాష తదితర ప్రేరేపణలకు, ఇతర ప్రలోభాలకు లొంగకుండా నిజాయతీగా ఓటు వేయాలని, ఓటుహక్కు ఉన్న కుటుంబ సభ్యులకు సూచించాలన్నారు.

ఓసీపీ-3 సీహెచ్‌పీలో సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-2 పరిధిలోని ఓసీపీ-3 సీహెచ్‌పీలో సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. శుక్రవారం అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. సీహెచ్‌పీలో దుమ్ము సమస్య లేకుండా చూడాలని, మ్యాన్‌పవర్ పెంచాలని, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. నాయకులు ఎల్.ప్రకాశ్, కె.రాజరత్నం, అన్నారావు, మహేందర్, ఎజ్జె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాల అందజేత



నియామక పత్రాలు అందజేస్తున్న జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు

రామగిరి: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మెడికల్ అన్‌ఫిట్, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్‌లు 13 మందికి శుక్రవారం కారుణ్య నియామక పత్రాలను ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు అందజేశారు. పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ప్రాజెక్టు అధికారి కె.రాజేందర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, డీవైపీఎంలు కె.మారుతి, గుర్రం శ్రీహరి, యూనియన్‌ల నాయకులు డీటీ రావు, శ్రీనివాసరావు, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ గ్రంథి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న డీవైపీఎంకు సన్మానం



గోదావరిఖని: ఆర్జీ-1 ఏరియా పర్సనల్ విభాగంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్‌గా పనిచేస్తూ సింగరేణి సూపర్‌బజార్ డివిజనల్ మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న నరేస్ చక్రవర్తిని శుక్రవారం సన్మానించారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. డీజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, అధికారులు సారంగపాణి, శ్రావణ్‌కుమార్, హన్మంతరావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

ధర్మారం: మంచి ఆహార అలవాట్లను అలవర్చుకోవాలని, ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ కోరారు. ధర్మారం మండల కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా మహిళ సాధికారత ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం స్థానిక కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులకు ఉన్నత విద్య, సేఫ్టీ అండ్ సెక్యూరిటీ గురించి అవగాహన కల్పించారు. మండల విద్యాధికారి ఛాయాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బ్లాండీనా, టీచర్ రాజు, అంగన్‌వాడీలు కళావతి, భాగ్యలక్ష్మి, రమాదేవి, కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, మెడికల్ సూపర్‌వైజర్ విజయలలిత పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మండలానికి రూ.1.40కోట్లు మంజూరు

ముత్తారం: మండలంలోని 8గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎంఎస్ఆర్జీఎస్ నిధుల కింద రూ.1.40కోట్లు మంజూరు చేయించారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు. మండలంలోని అడవిశ్రీరాంపూర్‌కు రూ.12లక్షలు, హరిపురం రూ.5లక్షలు, కేశనపల్లికి రూ.60లక్షలు, ఖమ్మంపల్లికి రూ.5లక్షలు, మైదంబండ రూ.5లక్షలు, ఓడేడ్ రూ.16లక్షలు, లక్కారానికి రూ.5లక్షలు, పారుపల్లికి రూ.30లక్షలు మంజూరు అయ్యాయని వెల్లడించారు. నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేటకు చెందిన నేరెళ్ల కొమురయ్యగౌడ్ అనే గీత కార్మికుడు శుక్రవారం ఈత చెట్టు గీస్తున్న క్రమంలో అదుపు తప్పి కిందపడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం గోదావరిఖనిలోని ఓ ఆస్పత్రికి తరలించారు. బాధితుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

కుక్కదాడిలో నలుగురికి గాయాలు

ఓదెల: మండలంలోని జీలకుంటలో కుక్క దాడితో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. శుక్రవారం గ్రామంలో పనుల కోసం బయటకు వెళ్లిన బంగారి సమ్మక్క, రమేశ్, శ్రీనివాస్, లస్మమ్మకు తీవ్రగాయాలయ్యాయి. బంగారి సమ్మక్క కాలుకు తీవ్రగాయం కావడంతో ఓదెల పీహెచ్‌సీలో డాక్టర్ శాబోద్దీన్ ప్రథమ చికిత్స చేసి కరీంనగర్‌కు తరలించారు. కుక్క ఒకేసారి నలుగురిని కరవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

ఆయన నేత్రాలు సజీవం

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన కురుమల్ల భూమయ్య(52) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. నేత్రదానం గురించి మృతుడి కుమారుడు కుమార్‌కు ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి అవగాహన కల్పించారు. సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారు నూక రమేశ్ ఆధ్వర్యంలో భూమయ్య నేత్రాలను సేకరించి హైదారాబాద్‌కు తరలించారు. మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి భూమయ్య కుటుంబ సభ్యులను అభినందించారు.

తైబజార్ వేలం

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ తైబజార్(2024-25) వేలం పొన్నం శ్రీనివాస్ రూ.13లక్షలకు దక్కించుకున్నారని కమిషనర్ కట్ల వేణుమాధవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి ఆధ్వర్యంలో తైబజార్ వేలం నిర్వహించారు. వేలంలో ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా పొన్నం శ్రీనివాస్ వేలం దక్కించుకున్నారని తెలిపారు.

రాజధాని ఏసీ బస్సును వినియోగించుకోండి

మంథని: మంథని నుంచి హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ వరకు నూతనంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రాజశేఖరం కోరారు. మంథని బస్టాండ్ నుంచి ప్రతిరోజు రాత్రి 11గంటలకు బయలు దేరుతుందన్నారు. అలాగే హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఉదయం 8.30కు బయలుదేరి 9.45కు బయలు దేరుతుందన్నారు. మంథని నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు రూ.620, హైదరాబాద్‌కు రూ.600, జేబీఎస్‌కు రూ.570 టికెట్ ధర నిర్ణయించినట్లు డీఎం చెప్పారు.

ఏఎస్సైగా పదోన్నతి

జ్యోతినగర్: మంచిర్యాల జిల్లా మందమర్రి సర్కిల్ కాసిపేట పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్టీపీసీ రామగుండం మేర కాలనీకి చెందిన గట్ల శ్రీనివాస్ ఏఎస్సైగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు శుక్రవారం వన్ స్టార్ పెట్టి అభినందించారు.

పది పరీక్షల్లో రాణించాలి



హాల్‌టికెట్ అందజేస్తున్న సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ

గోదావరిఖని: పదోతరగతి పరీక్షల్లో రాణించి తల్లిదండ్రులకు, సింగరేణి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు స్వర్ణలత, శశికళ, శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థి దశ చాలా ముఖ్యమైంది



మాట్లాడుతున్న జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

యైటింక్లయిన్‌కాలనీ: విద్యార్థి దశ ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమైందని ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అన్నారు. ఈనెల 18 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జీఎం మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తమ గ్రేడింగ్ సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి, పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్ర ప్రసాద్, హెచ్‌ఎం సుందర్‌రావు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: ఉపాధిహామీ కూలీలకు శుక్రవారం ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు పంపిణీ చేశారు. వేసవి తీవ్రత దృష్టిలో పెట్టుకుని పని ప్రదేశాల్లో నెట్ షెడ్స్ ఏర్పాటు చేయాలని, అర్హులైన కూలీలందరికీ పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు. ఎంపీపీ నూనేటి సంపత్, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, సూపిరింటెండెంట్ సురేశ్, ఏపీవో మంజుల, కార్యదర్శులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, సతీశ్‌గౌడ్, మంగారెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి పూర్వ వైభవం తీసుకొస్తా

సుల్తానాబాద్: ఆలయానికి పూర్వ వైభవం తీసుకొస్తానని పెరిగిద్దె హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల రామేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కండేయ కాలనీలో ఉన్న పెరిగిద్దె హనుమాన్ ఆలయంలో కమిటీ సభ్యులతో దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ సుజాత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ కమిటీ డైరెక్టర్లుగా కత్తెర్ల పోచమల్లు, కోట శ్రీనివాస్, న్యాతరి సాయిరాం, పిడుగు విమల, అభిలాష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీపీ బాలాజీరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, వేణుగోపాల స్వామి చైర్మన్ పల్లా మురళీధర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, మహేందర్, పెద్దన్న, రమేశ్, కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్‌రావు, అన్నయ్యగౌడ్, అబ్బయ్యగౌడ్, రాజు ఉన్నారు.



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న కమిషనర్ సుజాత

విధుల్లో నిర్లక్ష్యం వద్దు

రామగిరి: మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని జెడ్పీ సీఈవో నరేందర్ అన్నారు. శుక్రవారం రామగిరి మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ఎంపీడీవో శైలజారాణి, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొన్నిరోజులుగా మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది సరిగ్గా విధులు నిర్వహించడం లేదని, సమయానికి హాజరు కావడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో సీఈవో తనిఖీ చేశారు. సిబ్బంది సక్రమంగా సమయానికి విధులకు హాజరు కావాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. సూపరింటెండెంట్ ఉమేశ్‌కుమార్, ఎంపీవో సమ్మిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛంద సేవలో ముందుండాలి

పెద్దపల్లిరూరల్: ఉన్నత విద్య చదివే యువత సమాజహితం కోసం స్వచ్ఛంద సేవ చేయడంలో ముందుండాలని శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మనోహర్ కోరారు. గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీ వలంటీర్లు మారెడుగొండలో చేపట్టిన శిబిరంలో విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమన్నారు. ఓటు విలువను తెలిపేలా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కోఆర్డినేటర్ సమద్ ఉన్నారు.

ఆదర్శ అంగన్‌వాడీలో పోషణ్ అభియాన్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ అభియాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. కేంద్రం నిర్వాహకురాలు పెండ్యాల విమలమ్మ, కమటీ సభ్యులు ఆర్.లావణ్య, శారద, పెసరి స్వాతి, గొర్రె లావణ్య, కొదురుపాక లక్ష్మి, ఆశావర్కర్లు పెసరి జ్యోతి, స్రవంతి, శిరీష హాజరయ్యారు.

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-3లో శుక్రవారం పోషణ మాసంలో భాగంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శ్రావణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూర్యకళ, ఏఎన్ఎం దేవేంద్ర పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ధర్మారం మండల కేంద్రంలో ప్రాథమిక గొర్రెల కాపరుల సంఘం మండల అధ్యక్షుడు జంగ మహేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. యాదవసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా మాజీ కార్యదర్శి మల్లయ్య, గొర్లకాపరుల సంఘం మండల ఉపాధ్యక్షుడు మల్లయ్య, మండే మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

కాన్షీరాం జయంతి



నివాళి అర్పిస్తున్న నేతలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి నిర్వహించారు. జెండాకూడలిలోని కాన్షీరాం విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా కోకన్వీనర్ అనిత, నాయకులు నర్ల గోపాల్, అరుణ, నాయకులు రామిళ్ల శారద, శంకరయ్య, ఓంప్రకాశ్, రాకేశ్, నర్సయ్య, సోహెల్, రాయమల్లు, రజిత, శ్రీధర్, రవికుమార్, సతీశ్, సుమలత ఉన్నారు.

ఎలిగేడు: శుక్రవారం మండల కేంద్రంలో కాన్షీరాం జయంతి నిర్వహించారు. న్యాతరి పోచయ్య, జల్లి రమేశ్, కవ్వంపల్లి బాపయ్య, కవ్వంపల్లి రామస్వామి, గుజ్జుల నంభయ్య, అల్లి ఆనంద్ ఉన్నారు.

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామంలో శుక్రవారం కాన్షీరాం జయంతి బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీఎస్పీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్, మండల అధ్యక్షుడు రేణికుంట్ల మల్లేశ్, నాయకులు ఏట సంపత్, పులిపాక బొంద్యాలు, కాసిపేట రాజ్‌కుమార్, రాజు, విష్ణు, తిరుపతి పాల్గొన్నారు.